

# 1. లీడ్ ఇండియా 2020
# స్ఫూర్తి గేయం

*రచన : ప్రొ॥ యన్.బి. సుదర్శన్ ఆచార్య*

**పల్లవి :** లీడ్ ఇండియా 2020.... లీడ్ ఇండియా 2020....
స్వర్ణభారతీ బాటరా యువతరానికే స్ఫూర్తిరా ॥2॥
కలాం కలలు నిజము చేయగా ॥2॥
కదలి ముందుకై సాగరా... సాగరా... ॥స్వర్ణ॥
॥లీడ్ ఇండియా॥

చరణం 1: చేయి చేయి కలుపరా కదలి ముందు సాగరా
దేశమాత సేవలోనె దేశభక్తి చాటరా ॥2॥
భారతజాతి చరితనే విశ్వచరిత చేయరా
కలాం కలలు నిజము చేయ కదలి ముందుకేగరా ॥2॥ ॥స్వర్ణ॥
॥లీడ్ ఇండియా॥

చరణం 2: భరతజాతి గర్వపుత్ర భయమునింక వీడరా
వ్యక్తి ప్రగతి దేశప్రగతి వ్యక్తి యే ఒక శక్తిరా ॥2॥
సంకల్పమె చాలురా అసాధ్యమె లేదురా
కలాం కలలు నిజము చేయకదలి ముందుకేగరా ॥2॥ ॥స్వర్ణ॥
॥లీడ్ ఇండియా॥

చరణం 3: యువతచేతిలోనె దేశప్రగతి ఉందిరా ॥2॥
యువత తలుచుకుంటె చేయలేనిదేమీ లేదురా ॥2॥
గతమునంత మరువరా గగనమె నీ హద్దురా...
కలాం కలలు నిజము చేయకదలి ముందుకేగరా ॥2॥ ॥స్వర్ణ॥
॥లీడ్ ఇండియా॥

చరణం 4: అలనాటి ఉద్యమం క్విట్ ఇండియా పోరాటం
నేటి యువత ప్రగతియె లీడ్ ఇండియా ఉద్యమం ॥2॥
అగ్రగ్రామి భారతీ కలాం కలల వారధీ
కలాం కలలు నిజము చేయ కదలి ముందుకేగరా ॥2॥ ॥స్వర్ణ॥
॥లీడ్ ఇండియా॥



# 2. ఉపాధ్యాయులే దేశ నిర్మాతలు

*రచన : ప్రొ॥ యన్.బి. సుదర్శన్ ఆచార్య*

**పల్లవి :** మిత్రులారా తెలుసుకోండి ఉపాధ్యాయ వృత్తి మాది
వృత్తులన్నింటిలోనే ఆదర్శమైనది. ॥2॥
వ్యక్తి నిర్మాణమే దేశ నిర్మాణము
అప్‌బడే దేశ్‌ఖో బడో అన్న నినాదంతో
లీడ్ ఇండియా, లీడ్ ఇండియా లీడ్ ఇండియా 2020
యువ జాతీయోద్యమాన్ని నడిపిస్తాం, నినదిస్తాం. ॥2॥
॥మిత్రులారా॥

చరణం 1: విజ్ఞానపు విత్తనాల్ని నాటి
శాస్త్రీయపు జిజ్ఞాసను పెంచుదాం
ప్రతి విషయాన్ని పరిశీలించి ॥2॥
ప్రశ్నించే ఆత్మ విశ్వాసమే పెంచుదాం ॥2॥
॥మిత్రులారా॥

చరణం 2: సద్గుణాల సంపదనే పెంచి
దేశభక్తి ఎదఎదలో నింపుదాం
సదాచారమే సదాశయంగా ॥2॥
ఆచార్యదేవోభవ అనిపిస్తాం ॥2॥
॥మిత్రులారా॥

చరణం 3: కులమత భేదాలనే మరిచి
సమతా మమతలనే పెంచుదాం
మనమందరమూ.. భారతీయులేనని
జాతిని ఒకటిగా చేసే శక్తిగా మారుతాం ॥2॥
॥మిత్రులారా॥

# 3. స్వర్ణభారతి పిలుస్తున్నది

రచన : పి. మీనేష్



పల్లవి : స్వర్ణభారతి పిలుస్తున్నది చిట్టి తమ్ముడా
మన ధర్మభారతి పిలుస్తున్నది చిట్టి చెల్లెలా ॥2॥ ॥స్వర్ణ॥

చరణం 1: అశోకుడేలిన రాజ్యం మనది
గాంధీ నడిపిన మార్గం మనది ॥2॥
ఐకమత్యమే అండగా నిలిచిన ॥2॥
అఖండ భారత దేశం మనది ॥స్వర్ణ॥

చరణం 2: కులమతాలనే పక్కన పెట్టి
భారతీయుతే మా మతమంటూ ॥2॥
జాతినంతటిని ఏకం చేసే ॥2॥
రెండవ జాతీయోద్యమం మనది ॥స్వర్ణ॥

చరణం 3: నిరాశ నిస్పృహ వలయం నుండి
దాటరముందు జ్ఞానం పొంది ॥2॥
సర్వశక్తులు నీలో కలవు ॥2॥
సంశయించక ముందుకు నడువు ॥స్వర్ణ॥

చరణం : పట్టునేతకే పుట్టిన ఇల్లు
కొండపల్లిలో బొమ్మలకొలువు ॥2॥
ఆరు గజాల పట్టుచీరనే... ॥2॥
అగ్గిపెట్టెలో దాచిన ఘనత ॥స్వర్ణ॥

చరణం 5: యువత శక్తితో భారత దేశం
విశ్వనేతగా నిలుపుట కోసం ॥2॥
నడప మందిరా జాతీయోద్యమం ॥2॥
కలాం గారి కలా నిజం చేయగా ॥స్వర్ణ॥

# 4. లీడ్ ఇండియా 2020 ఉద్యమ యజ్ఞం



*రచన : తోటపల్లి భాస్కర్*

**పల్లవి :** కదిలిందోయ్ కదిలింది
రెండవ జాతీయోద్యమం
ఇది లీడ్ ఇండియా ఉద్యమం ॥2॥ ॥కదిలి॥

చరణం 1: భారతీయతే మా కులమంటూ
అభివృద్ధే మా మతమంటూ ॥2॥
దేశభక్తిని నరనరాలలో
నింపేటందుకు చేసే యజ్ఞం ॥3॥ ॥కదిలి॥

చరణం 2: యువత చేతిలోనే దేశ భవిత
వున్నదని నినదిస్తూ ॥2॥
యువతరాన్ని జాగృతి చేసి
నాయకులుగా నడిపించే యజ్ఞం ॥3॥ ॥కదిలి॥

చరణం 3: నిరక్షరాస్యత నిరుద్యోగము
అవినీతి వంటి జాతి సమస్యలు ॥2॥
వ్యక్తి సమస్యలే మూలమంటూ
శక్తి యుక్తులను పెంచే యజ్ఞం ॥3॥ ॥కదిలి॥

చరణం 4: వ్యక్తి అభివృద్ధే దేశాభివృద్ధి
యువశక్తియే దేశ శక్తియని ॥2॥
అగ్రగామిగా భారతమాతను
విశ్వనేతగా నిలిపే యజ్ఞం ॥3॥ ॥కదిలి॥

# 5. అదిగదిగో లీడ్ ఇండియా ...

రచన : తోటపల్లి భాస్కర్

పల్లవి : అదిగదిగో... లీడ్ ఇండియా...
నీవు నేను కదలాలయా....
దేశ మార్పు కోరాలయా...

అ.పల్లవి : పల్లె పల్లెన యువత భవితను
తీర్చి దిద్దగా సంకల్పించి......
సాటి లేని ఈ శిక్షణ ద్వారా....
ప్రగతి పదానికి నాంది పలుకగా... ॥అది॥

చరణం 1: డబ్బై యేళ్ల స్వతంత్ర దేశం
అభివృద్ధి కొరకు నినదిస్తూ...
బాలలు యువతను తీర్చిదిద్దగా
ప్రణాళికలతో పరుగులు తీస్తూ... ॥డబ్బై॥
స్వర్ణ భారతీ విజయ కేతనం
ఎగరాలన్నది లీడ్ ఇండియా । ఆ..ఆ ఓ ఓ...॥అది॥

చరణం 2 : ధనవంతుడు అతి ధనవంతుడై
పేదవాడు నిరుపేదౌతుంటే ।
పదికి నలుగురు ఆకలితోటి
అలమటించి కనుమూస్తూండగ ॥ధన॥
పేదరికాన్ని పారద్రోలగా
ఉదయించెను మన లీడ్ ఇండియా! ఆ..ఆ ఓ ఓ... ॥అది॥

చరణం 3: యువతే దేశ వెన్నుముకంటూ.....
భవితకు వీరే ప్రాణమంటూ
అబ్దుల్ కలాం అడుగు జాడలో...
అగ్రగామి భారత నిర్మాణం ॥యువ॥
ముందు తరాలకు పునాది వేయగ
పూర్వ వైభవం మళ్ళీ రాదా ! ఆ ఆ ఓ ఓ... ॥అది॥

# 6. స్నేహం విలువను తెలిపే పాట

**సేకరణ : లీడ్ ఇండియా**




**పల్లవి:** మరువకు మరువకు మన స్నేహం ఓ నేస్తం ..ఆ..ఆ..ఆ
మనసు పెట్టి వింటావా నేస్తం మనదే మనదే సమస్తం ..
ఆ...ఆ...ఆ..ఆ ఓ..ఓ ఓ..ఓ ॥మరువకు॥

చరణం 1: జగతిలోన విలువైనది మన స్నేహమురా..
మరిచినా మరువలేనిది మన బంధమురా ॥2॥
భావితరాలకు మన స్నేహం ఆదర్శం కావాలిరా...
ఆ...ఆ...ఆ..ఆ ఓ..ఓ ఓ..ఓ ॥మరువకు॥

చరణం2 : నింగిలో మెరిసే తారల్లా మన స్నేహమురా...
నిత్యం వెలుగొందాలిరా జయకేతనమై ... ॥2॥
భారత మాత బిడ్డలం బంగరు భవితకు వారసులం
భారతమాత బిడ్డలం కలాం కలలకు సారథులం
ఆ...ఆ...ఆ..ఆ ఓ..ఓ ఓ..ఓ ॥మరువకు॥

# 7. విశ్వగురువు నా దేశం




***రచన : తోటపల్లి భాస్కర్***

**పల్లవి :** నాదేశం నాదేశం
విశ్వగురువు నాదేశం విశ్వనేత నాదేశం
సకల శాస్త్ర సంపదల నిధిరా నా భారతదేశం ॥2॥
రకరకాల సంస్కృతుల నిలయం ఈ పుణ్య ప్రదేశం ॥నాదేశం॥

చరణం 1: జ్ఞానజ్యోతులు వెలిగిన దేశం
వేద శాస్త్రములు వెలసిన దేశం
ఆయుర్వేదం పుట్టినదేశం
శస్త్రచికిత్స నేర్పిన దేశం ॥2॥
క్యాలెండర్ జీరో థియరీ లోకానికి పంచిన దేశం ॥నాదేశం॥

చరణం 2: గణిత శాస్త్రము వెలసిన దేశం
ఖగోళ శాస్త్రము వెలిగిన దేశం
విద్యాలయాలు కలిగిన దేశం
జ్యోతిష్యము పుట్టిన దేశం ॥2॥
నాట్యాన్ని, సంగీతాన్ని, శిల్పకళను నేర్పిన దేశం ॥నాదేశం॥

చరణం 3: గౌతమ బుద్ధుడు పుట్టిన దేశం
గాంధీ మహాత్ముడు వెలిగిన దేశం
వివేకానందుడు వెలసిన దేశం
అబ్దుల్ కలాం నడిచిన దేశం ॥2॥
సహనాన్ని శాంతాన్ని జన్మహక్కులుగా పొందిన దేశం ॥నాదేశం॥

# 8. భారతదేశం – సకల భావ సంగమం

*రచన : తోటపల్లి భాస్కర్*



| | | |
|---|---|---|
| **పల్లవి :** | వేదాలకు నిలయంగా ఈ ఆమని | |
| | దేశ దేశాలలో గొప్పదిరా భారతావనీ | ॥2॥ |
| | రక రకాల సంస్కృతులకు ఇది ఓ నిలయం | ॥2॥ |
| | సకల భావ సంగమాల నిధి ఈ భరతం | ॥వేదాలకు॥ |
| చరణం 1: | హిందువులు ముస్లిములు మరి క్రైస్తవులు | |
| | హరిజనులు గిరిజనులు అన్యకులజులు | ॥2॥ |
| | అందరు ఒక కుటుంబమై మసిలేటి తీరు | ॥2॥ |
| | సమైక్యతకు ఈ దేశం పెట్టిన పేరు | ॥వేదాలకు॥ |
| చరణం 2: | నేను నా దేశమనే చక్కని భావం | |
| | ప్రతి మనిషి మనస్సులో కదలాని నిత్యం | ॥2॥ |
| | భాషేది అయిన ఒకటే అందరము | ॥2॥ |
| | ఐకమత్య మొకటే మనకున్న ఆయుధం | ॥వేదాలకు॥ |
| చరణం 3: | తర తరాల భరత మాత శృంఖలాలు | |
| | తొలగించగా నేలరాలే ఎందరెందరో | ॥2॥ |
| | అహింసయే ఆయుధమని తెలిపే నోయి | ॥2॥ |
| | భరత మాత కిరీటాన గాంధీ కలికితురాయి | ॥వేదాలకు॥ |

# 9. జీవితం - లక్ష్యం



*రచన : తోటపల్లి భాస్కర్*

**పల్లవి :** పట్టిన పట్టు విడువకురా
పుట్టిన నేలను మరువకురా
మొక్క ఎదిగి మానైన రీతిన
దిక్కుల నాక్రమించరా... నలుదిక్కుల నాక్రమించరా ॥పట్టిన॥

చరణం 1: ప్రశ్నించి పరిశీలించి పరిశోధన గావించి
పరిపరి విధములుగా నీవు ప్రతిభ నెంతో సాధించి ॥ప్రశ్నించి॥
నీలో వున్న అపారమైన శక్తిని గుర్తించాలి.
నీతో వున్న ఎందరికో ఓ మార్గం చూపించాలి. ॥నీలో॥
॥పట్టి॥

చరణం 2: నైపుణ్యత నాణ్యతలో నీదైన శైలిని చూపి
మాతృదేశ ఖ్యాతిని పెంచే ప్రయోగాలు ఎన్నో చేసి ॥నైపు॥
నీ ఉనికి పదికాలాలు పదిలంగా వుండాలి
నీ నామం నలుగురినోట మారు మ్రోగుతుండాలి ॥నీలో॥
॥పట్టి॥

చరణం 3: సాధనను గమ్యాన్నీ కలనైన మరువకురా
సాధించి తీరే వరకు దీక్షను విరమించకురా ॥సాధన॥
కొండలనైన పిండి చేయగల సత్తా నీకే వుంది
ఆ దేవుడండతో నీలోవున్న శక్తే వికసిస్తుంది ॥కొండ॥
॥పట్టి॥

# 10. విశ్వనాయకులవ్వాలంటే...

*రచన : డా॥ గీతా చల్లా*



**పల్లవి** విద్యార్థులే మీరు తమ్ముడా!
విశ్వనాయకులౌతారు తమ్ముడా!
భయం వదిలి నీవు తమ్ముడా!
బయలు దేరవోయి తమ్ముడా! ॥2॥

అనుపల్లవి: మేమెట్లా పోయేది అన్నయ్యా
మాకేది తెలియదు అన్నయ్య ॥2॥

చరణం 1: వినురా వినురా ఓ తమ్ముడా
వివరించి చెబుతాను తమ్ముడా ॥2॥
సేవకుడే నీవు తమ్ముడా
నాయకుడు అవుతావు తమ్ముడా ॥2॥ ॥మేమెట్లా॥

చరణం 2: కలసి మెలసి ఉండు తమ్ముడా
కష్టాలు కడదేర్చు తమ్ముడా ॥2॥
ఏమిటి ఎందుకని తెలుసుకో
పరిశోధనా జరుపు తమ్ముడా ॥2॥ ॥మేమేట్లా॥

చరణం 3: చక్కగా మాట్లాడు తమ్ముడా
చదువులో ముందుండు తమ్ముడా ॥2॥
వినడం వ్రాయడం తమ్ముడా
చదవటం నేర్చుకో తమ్ముడా ॥2॥ ॥మేమేట్లా॥

చరణం 4: సమగ్ర అవగాహన చేసుకో
సర్వం నేర్చుకో తమ్ముడా ॥2॥
గొప్ప లక్ష్యాన్ని ఎంచుకో తమ్ముడా
ఆ లక్ష్యాన్ని సాధించు తమ్ముడా ॥2॥
వింటాం వింటాం అన్నయ్య
మీరు చెప్పినట్టు వింటాము అన్నయ్య
నాయకులౌతాము అన్నయ్య
విశ్వనాయకులౌతాము అన్నయ్య ॥విద్యార్థులే॥

# 11. మానవతా విలువలు



***రచన : తోటపల్లి భాస్కర్***

**పల్లవి** : సత్యం తెలుసుకో
దైవత్వం చేరుకో
ధైర్యంగా శాంతంగా ప్రేమగా మసలుకో ॥సత్యం॥
సహనంగా సౌమ్యంగా సాంగ్యత్యం చేరుకో

చరణం 1: మానవ విలువలు శాశ్వతమైనవి
మానవ జన్మా ఉన్నతమైనది
మనసులో దాగిన శక్తులను ॥2॥
వెలికి తీయుటే మానవ ధర్మం ॥2॥
మనుషులు ఋషులై మహర్షులై
నిలిచి పోవుటకు ఇది మార్గం ॥సత్యం॥

చరణం 2: ఇవ్వడమే మనలోవున్నా దైవత్వం
పొందడమే వుంటే అదియే రాక్షసత్వము ॥2॥
ఏది ఇవ్వగలవో నీవు అదే పొందగలవూ... ॥2॥
ఏది విత్తగలవో అచ్చట అదే మొలకెత్తును ॥సత్యం॥

చరణం 3: కనపడుచున్నది ఒకటి
కనపడనిది ఇంకొకటి ॥2॥
శాశ్వతమైనది ఏదో.. ఆ శాశ్వతమైనది ఏదో... ॥2॥
నిలచి పోయేది ఏదో.. మాయమయ్యేది ఏదో... ॥సత్యం॥

# 12. ఓ వెలిగే వెన్నేలమ్మా...

సేకరణ : లీడ్ ఇండియా



**పల్లవి :** ఓ వెలిగే వెన్నేలమ్మా చల్లాని జాబిలిమ్మా
తెల్లాని మల్లెరెమ్మా విరబూసిన జాజికొమ్మా
నా కొడుకు యాడన్నా కనిపించిండా ఆ.ఆ.ఆ...
నేననుకొని నీ ఒడిలో నిదరోయిండా ॥2॥

చరణం 1: పొద్దు పొడవక ముందే లేచి
పొట్టచేత పట్టుకోని
కరకరమనే ఎండల్లోనా
కల్లాలెంబాడి బోయి
కడుపునాయా గట్టి కొడుకో ఓ.ఓ.ఓ...
దక్కించుకుంటిని గదరా కొడుకా ఆ.ఆ.ఆ...
దక్కించుకుంటిని గదరా కొడుకా
॥ఓ వెలిగే వెన్నెలమ్మా॥

చరణం 2: ఎక్కడ ఉన్నవో కొడుకా యాడ తిన్నావో కొడుకా
ఏ తల్లి చేరదీసే ఏ తండ్రి సేదదీర్చే
ఏ పూటకాపూట కొడుకో ఓఓఓ....
కడుపాకలి ఎవరికి ఎరుకర కొడుకా ఆఆఆ....
కడుపాకలి ఎవరికి ఎరుకర కొడుకా
॥ఓ వెలిగే వెన్నెలమ్మా॥

# 13. నవమాసాలు మోసిన తల్లి....

సేకరణ : లీడ్ ఇండియా



**పల్లవి :** నవమాసాలు మోసిన తల్లి
ప్రేమకే నే దూరమా
బువ్వ పెట్టి నను బుజ్జగించిన
తల్లి లాలనకు దూరమా.....
నాతల్లి లాలనకు దూరమా.....

॥నవమాసాలు॥

చరణం 1: పొద్దువాలుతోంది నాకు అమ్మలాలనేదీ
ఈ వెన్నెల రాతిరిలో ఆ గోరుముద్దలేవీ
ఓతల్లి నీ జోల పాటలేక కంటికి కునుకే రాదమ్మా
ఓ తల్లి నీ చేతి ముద్దలేక కడుపుకి ఆకలి బాదమ్మా

॥నవమాసాలు॥

చరణం 2: నాన్న ఉన్న గాని నాకు జోల పాడగలడా
కన్న తండ్రి అయిన యదతో పాలు ఇవ్వగలడా
ఓతల్లి నీ జోల పాటలేక కంటికి కునుకే రాదమ్మా
ఓ తల్లి నీ చేతి ముద్దలేక కడుపుకి ఆకలి భాదమ్మా

॥నవమాసాలు॥

చరణం 3: ఈ లేత గుండేలోన తీరని భాదను నింపావు
నా చిన్నారి కన్నుల్లో కన్నీళ్లను నింపావు
తిరిగిరాని తీరాలకెళ్ళి నన్నొంటరి చేశావు
బ్రతుకులో భాదను నింపావు ॥ఓ తల్లి॥

॥నవమాసాలు॥

# 14. నాన్న విలువను తెలిపే పాట

సేకరణ: లీడ్ ఇండియా



**పల్లవి:** నాన్న నాన్న నాన్న ...
నీ మనసెంత మంచిదో నాన్నా..
నాన్న నాన్న నాన్న...
నీ ప్రేమంత గొప్పదో నాన్నా...


చరణం 1: మేము అమ్మ కడుపులో ఉన్నప్పుడూ
అమ్మ మనసు కష్టపెట్టలేదట
మేము భూమి మీద పడ్డ వేలప్పుడూ
బాధలన్ని మరిచిపోయినావటా..
ముద్దు పెట్టుకొని గుండెకత్తుకుంటవూ.. ॥2॥
బారసాల జేసి గావురంగా జూసుకుంటవూ... ॥నాన్న॥

చరణం 2: కుటుంబ బారమంత మోసుకస్తవూ
భాద్యతకు మారుపేరు అయినవూ
కష్టమంత కడుపులోనే దాసుకుంటవూ
నీ కన్నీళ్ళు కంటిరెప్ప దాటనీయవూ
మేము ఒక్క పూట పస్తులున్న చూడలేవయ్యా...ఆ..ఆ ॥2॥
నువ్వు ఎన్ని పస్తులున్నావో చెప్పలేమయ్యా... ॥నాన్న॥

చరణం 3: ఏలు పట్టుకోని నడక నేర్పుతావ్
ఎదల మీద ఎత్తుకొని పొంగిపోయినవూ
మా మంచి చెడ్డలన్ని మాకు జెప్పినవ్
మేము ఎదుగుతుంటే నువ్వు పొంగిపొతవూ
బుద్దులెన్నో జెప్పుతవ్ బుజ్జగించుతావ్...ఆ ఆ ॥2॥
మా తప్పులన్ని నవ్వుతోనే మన్నించుతావ్ ॥నాన్న॥

# 15. శారీరకాభివృద్ధికి నియమాలు

*రచన : తోటపల్లి భాస్కర్*



**పల్లవి:** ఆరోగ్యం గుండాలంటే వెన్నెలో వెన్నెలా
ఆచరించే నియమాలున్నాయి వెన్నెలా
అనుసరించే మార్గాలున్నాయి వెన్నెలా ॥ఆరోగ్యం॥

చరణం 1:
నిదురలేవగానే ముందు వెన్నెలో వెన్నెలా లీటర్‌పైగా నీరూ...వెన్నెలో వెన్నెలా
త్రాగినాక హాయిగా వెన్నెలో వెన్నెలా మలమూత్ర వ్యాయమము వెన్నెలో వెన్నెలా
మలమూత్ర విసర్జనకు వెన్నెలో వెన్నెలా సిద్ధంగా వుంటేను వెన్నెలో వెన్నెలా
అప్పుడర్థమౌతుంది వెన్నెలా నీకు నీరు ఎంత ముఖ్యమో వెన్నెలా వెన్నెలా
॥ఆరోగ్యం॥

చరణం 2:
దీర్ఘమైన శ్వాసను వెన్నెలో వెన్నెలా సాధన చేస్తుంటేను వెన్నెలో వెన్నెలా
దీర్ఘకాల జీవితం వెన్నెలో వెన్నెలా వరముగా నీ కొసగేను వెన్నెలో వెన్నెలా
వ్యాయామం చేస్తేను వెన్నెలోవెన్నెలా శరీరం దృఢమౌను వెన్నెలో వెన్నెలా
ప్రాణాయామం చేస్తేను వెన్నెలా నీకు బుద్ధి బలం పెరుగుతుంది వెన్నెలో వెన్నెలా
॥ఆరోగ్య॥

చరణం 3:
పండ్లు కూరగాయలు వెన్నెలో వెన్నెలా ఆకుకూరలు దుంపలు వెన్నెలో వెన్నెలా
సమతుల్య ఆహారం వెన్నెలో వెన్నెలా పీచుపదార్థాలు వెన్నెలో వెన్నెలా
సహజసిద్ధమైనవైతే వెన్నెలో వెన్నెలా సౌఖ్యంగా వుంచుతాయి వెన్నెలో వెన్నెలా
నిజమైన బుద్ధి కలిగి వెన్నెలో వెన్నెలా అసలైన గమ్యమెరుగు వెన్నెలో వెన్నెలా
॥ఆరోగ్యం॥

# 16. ప్రవర్తన – పరివర్తన

*రచన : తోటపల్లి భాస్కర్*



**పల్లవి** : చెడు నడతలు నడవకు
చెడు స్నేహం చేయకు
" మిడిమేలపు వయసులో
పెడదారులు పట్టకు " ॥2॥

చరణం 1: ఆ దేవుడు నీ కిచ్చిన జీవితము
అందమైన తెల్లని ఓ కాగితము
చిరుగులు పడకుండా దాన్ని చూసుకోవాలి
మనుగడపై మంచి పాట రాసుకోవాలి ॥2॥ ॥చెడు॥

చరణం 2: బ్రతుకును ఒక ప్రమిదగా భావించాలి
నీతి అనే నూనె పోసి వెలిగించాలి
ఆ దీపం వెలుతురే నీకు దారి చూపాలి
ఆ బాటలో నీ పయనం నిండుగా సాగాలి ॥2॥ ॥చెడు॥

చరణం 3: స్త్రీ పురుషులు ఇరువురికి గుణమే ముఖ్యం
నరజాతిలో అందరికి నడవడి ముఖ్యం
ఏ పంటకు అయిన గాని ఎరువు చాలా ముఖ్యం
ఆ రీతిగా ప్రతి మనిషికి పరువు చాలా ముఖ్యం ॥2॥ ॥చెడు॥

# 17. తోడుగ ఉంటానమ్మా చిన్నారి చెల్లెమ్మ

**సేకరణ: లీడ్ ఇండియా**



**పల్లవి:**

తోడుగ ఉంటామమ్మా చిన్నారి చెల్లెమ్మ
మీ నీడగ ఉంటామమ్మా మా ప్రాణమే మీరమ్మా ॥2॥
లీడ్ ఇండియా చెట్టు నీడలో కలిసిన పక్షులము ॥2॥
భారతమాత అగ్రగామికై చేతులు కలిపాము
కులాలు మతాలు వేరైనా మన అంతరమొకటేనమ్మా..
॥తోడుగా॥

**చరణం 1 :**

అమ్మలోని మొదటి అక్షరం మేమే అవుతాము
నాన్నలోని చివరి అక్షరం మేమే అవుతాము ॥2॥
అమ్మానాన్నల మరిపించె మరో అన్నలమవుతాము ॥2॥
॥తోడుగా॥

**చరణం 2 :**

అన్నయ్య అని పిలిచినప్పుడు అమ్మను మరిచాము
మాతోపాటే నడిచినప్పుడు నాన్నగ తలిచాము ॥2॥
చిరునవ్వుతో మీరు పలకరించితే చిరకాలం మదికానందం
॥తోడుగా॥

# 18. మల్లెలు జల్లుమనే వేళ

**సేకరణ: లీడ్ ఇండియా**

**పల్లవి:** మల్లెలు జల్లుమనే వేళ మంచుకురిసె వేళా
మళ్ళీ రాలేరా... మమ్ముల మరిచిపోతారా ॥2॥
నింగినేల కలిసే వేళ రారా మీకు మనసు లేదా
మళ్ళీరాలేరా... మమ్ముల మరచిపోతారా... ॥2॥

చరణం 1 : మాటలతోనే మనసును దోచిన అన్నలు మీకు వంచనాలు ॥2॥
నింగినేల కలిసే వేళ రారా మీకు మనసు లేదా
మళ్ళీరాలేరా... మమ్ముల మరచిపోతారా.. ॥2॥

చరణం 2 : చీకటిలోనే దారిని చూపిన ఆచార్య వందనాలు ॥2॥
నింగినేల కలిసే వేళ రారా మీకు మనసు లేదా
మళ్ళీరాలేరా... మమ్ముల మరచిపోతారా.. ॥2॥

చరణం 3 : స్నేహంతోనే బంధం వేసిన అన్నలు మీకు వందనాలు
నింగినేల కలిసే వేళ రారా మీకు మనసు లేదా ॥2॥
మళ్ళీరాలేరా... మమ్ముల మరచిపోతారా.. ॥2॥

చరణం 4 : జీవితంలోనే లక్ష్యం నింపిన ఆచార్య మీకు వందనాలు ॥2॥
నింగినేల కలిసే వేళ రారా మీకు మనసు లేదా
మళ్ళీరాలేరా... మమ్ముల మరచిపోతారా.. ॥2॥

# 19. కలామ్‌కు సలామ్ గీతం

**సేకరణ: లీడ్ ఇండియా**



**పల్లవి:** భారత రత్నమా అందుకో సలామూ..
మా ఆణిముత్యమా అబ్దుల్ కలామూ
ప్రపంచ దేశాలలో నిలిచిన ఆదర్శమా...
రేపటి తరంలోన నింపిన సందేశమా..
మానవతా మూర్తి మీ జీవితమే మాకు స్ఫూర్తి

అను పల్లవి: అబ్దుల్ కలాము సారు మీకిది మా జోహారూ ఓ ॥2॥
॥భారత రత్నమా॥

చరణం 1 : పేదరికాన్ని నీవు సవాలుతో గెలిచినవ్
దేశం గర్వించే శాస్త్రవేత్తగా ఎదిగినవ్
భారత రాష్ట్రపతిగా సేవలు అందించినవ్
మువ్వన్నెల జెండకు ముద్ద బిడ్డవైనవు
ఇస్రో కీర్తి ప్రతిష్టలు పెంచిన మిసైల్‌మాన్ పుట్టుక
చావు నీది బ్రతుకంతా దేశానిది.
॥భారత రత్నమా॥

చరణం 2 : భారతమాత గన్న గొప్ప దేశ భక్తుడా...
జీవిత పాఠాలను నేర్పిన ఉపాధ్యాయుడా..
యువతకు ఊపిరూదే నీలోని మాటలు ..
చరిత్ర సృష్టిచెను నువు నడిచిన బాటలు
తరగనిమేధస్సు పసిపిల్లల నీ మనసు
ఎలా మరువగలము నిన్నేలా కొలువగలమూ...
॥భారత రత్నమా॥

## అభివృద్ధి భారత్‌కై డా॥ ఎ.పి.జె. అబ్దుల్ కలాం గారి ప్రతిజ్ఞను జోడించిన ప్రతిజ్ఞ

భారతదేశం నా మాతృ భూమి, భారతీయులందరూ నా సహోదరులు.
నేను నా దేశాన్ని ప్రేమించుచున్నాను. సుసంపన్నమైన, బహు విధమైన
నా దేశ వారసత్వ సంపద నాకు గర్వకారణం.
దీనికి అర్హత పొందడానికి సర్వదా నేను కృషి చేస్తాను.
నా తల్లిదండ్రుల్ని, ఉపాధ్యాయుల్ని, పెద్దలందరిని గౌరవిస్తాను.
ప్రతివారితోను మర్యాదగా నడుచుకుంటానని ప్రతిజ్ఞ చేస్తున్నాను.
వారి శ్రేయోభివృద్ధులే నా ఆనందానికి మూలం.
నేను సత్యంగా, ధర్మబద్ధుడనై, నీతి, నిజాయితీలతో
ఆధ్యాత్మిక జ్ఞానముతో జీవిస్తాను.
నేను అభివృద్ధి చెందుతూ, నా కుటుంబమును, నా పాఠశాలను, నా గ్రామాన్ని,
నా దేశాన్ని 2020 నాటికి అగ్రగామి దేశంగా చేస్తాను.

లీడ్ ఇండియా
లీడ్ ఇండియా
లీడ్ ఇండియా

